

బాలిక మృతిపై ఎస్‌పి విచారణ

ప్రజాశక్తి - రామచంద్రపురం


మాట్లాడుతున్న ఎస్‌పి రాహుల్ మీనా

పట్టణంలో సంచలనం సృష్టించిన ఐదో తరగతి విద్యార్థిని చిర్రా రంజిత అనుమానాస్పద మృతి పై జిల్లా ఎస్‌పి రాహుల్ మీనా విచారణ చేపట్టారు. ఈ మేరకు ఆయన బాలిక నివాసం ఉంటున్న గృహాన్ని శనివారం స్వయంగా పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బాలిక అనుమానాస్పద మృతిపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. ఐదు బృందాలను విచారణకు ఏర్పాటు చేశామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఈ కేసు వీలైనంత త్వరగా విచారణ పూర్తి చేస్తామన్నారు. ఆధారాలు లభించిన తర్వాత దీనిపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట రామచంద్రపురం డిఎస్‌పి రఘువీర్ పోలీసులు ఉన్నారు.

జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కె.అచ్చెన్నాయుడు
- జిల్లా సమీక్షా కమిటీ సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమిష్టిగా కృషి చేద్దామని వ్యవసాయ సహకార ఉద్యాన, డైయిరీ డెవలప్మెంట్, మత్స్యశాఖల,మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కె. అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం జిల్లా సమీక్షా కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించారు. ఇటీవల సంభవించిన మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టాలు, వ్యవసాయ ఉద్యాన పౌరసరఫరాలు మార్కెటింగ్, విద్యుత్ వివిధ రెవెన్యూ సమస్యలు వైద్య వసతుల కల్పన పశు సంవర్ధన పాడి పరిశ్రమల పనితీరుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమర్థవంతమైన ప్రణాళికలతో ముం దుకు వెళ్లాలన్నారు . మొంథా తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర నుండి క్షేత్రస్థాయి జిల్లా యంత్రాంగం ప్రజాప్ర తినిధులు భాగస్వామ్యంతో చేపట్టిన ముందస్తు హెచ్చ రికలు తీసుకున్న చర్యలు సఫలీకృతం కావడంతో నష్టాలను నివారించ గలిగామన్నారు. అయిన ప్పటికీ ఒక మహిళపై చెట్టు పడి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభా విత మండలాలలో వంట, గృహ, ఆస్తి నష్టాలు అంచనా రూప కల్పన ప్రక్రియ ఈనెల 7వ తేదీతో ముగిసిందన్నారు. రైతుల సకాలంలో నష్ట పరిహారం ఇన్‌పుట్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ, ఉద్యాన అధికారులు, ప్రజా ప్రతినిధులు వివిధ పంటల పరిస్థితిపై వివరాలు అందించారు. బాధిత కుటుంబాలకు అందిన పునరావాస తాత్కాలిక సహాయక ఉపశ మన చర్యలను అడిగి తెలుసుకున్నారు. తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రతీ నిరుపేదకు చేరాలని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అధికారులు పారదర్శకత పాటించాలన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్య మన్నారు. ప్రజలకు మంచి పాలనను అందించాలన్న దృక్పథంతో అధికారులు పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాటి ప్రస్తుత స్థితిపై సంబంధిత అధికారులు కమిటీ సభ్యు లకు వివరించారు. వ్యవసాయంపై ఆధార పడిన రైతులకు ఇబ్బందులు తలెత్తకుండుండేందుకు తీసుకున్న చర్యలు తదితర అంశాలను మంత్రికి కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ వివరించారు. జిల్లాలో సమస్యగా ఉన్న డెల్టా ఆధునికీకరణ, డ్రెయినేజీల్లో పూడిక తీసే పనుల కొరకు రూ.12 కోట్లు సర్వేకి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదన లు క్రోడీకరించి డెల్టా డ్రెయినేజీ పూడికతీత ఆధునికీకరణ వ్యవస్థకు అవసరమైతే బ్యాంకు రుణం ద్వారా చర్యలు చేపట్ట నున్నట్లు మంత్రి వెల్లడించారు. తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రాలకు వచ్చిన ముంపు బాధితులకు పునరావాస ఉపశ మన కార్యక్రమాల్లో భాగంగా 25 కేజీలు బియ్యం, ఐదు రకాలు నిత్యావసరాలతో పాటుగా రూ.3 వేలు తాత్కాలిక ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. తుపాను హెచ్చరికలు మూలంగా చేపల వేట కోల్పోయిన మత్స్యకార, చేనేత రంగ కార్మిక కుటుంబాలకు 50 కేజీలు బియ్యం, ఐదు రకాలు ఇచ్చే అవస రాలు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. పంట నష్టపరిహారాలను హెక్టారుకు రూ.17 వేల నుంచి రూ.25 వేలకు పెంచి అందిస్తున్నట్లు తెలిపారు. అరటి నష్టపరిహారంగా హెక్టారుకు రూ.35,000 ఇస్తున్న ట్లు వెల్లడించారు. జిల్లాలో 99.5 శాతం ఈ క్రాప్ నమోదు కావడం జరిగిందన్నారు .ఈ నెల 11 వరకు మిగిలిన శాతాన్ని పూర్తిచేసి నూటికి నూరు శాతం నమోదు చేయడం జరుగుతుందన్నారు. రీ సర్వే మూలంగా ఉత్పన్నమవుతున్న రెవెన్యూ సమస్యలు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మండలానికి మూడు రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి సమగ్రంగా సర్వే చేపడుతూ భవిష్య త్తులో రెవెన్యూ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరచుకున్న వారికి భూముల క్రమబద్ధీకరణ కింద శాశ్వత హక్కుల పట్టాలు జారీ చేస్తున్నామన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు జిల్లా వ్యవసాయ ఆధారిత పల్లపు ప్రాంతమని అత్యంత ప్రధానంగా ముంపు బెడదను నివారించాలని ముక్తకంఠంతో మంత్రిని కోరారు. అమలాపురం మండపేట ప్రాంతాలలోని అసంపూర్తి గా ఉన్న టిడ్కో గృహ నిర్మాణా లను పూర్తిచేసి మార్చి నెలలో సామూహి కంగా లబ్ధిదారులతో గృహ ప్రవే శాలు నిర్వహిస్తామన్నారు. గృహ నిర్మాణాల కొరకు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ను పరిగణనలో తీసుకుని నివేశనా స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయడా నికి చర్యలు చేపడతామ న్నారు. జిల్లావ్యాప్తంగా 18 శాఖలకు సంబంధించి నష్ట అంచనాలను రూపొందించి సమర్పించారన్నారు. కొబ్బరి చెట్టుకు నష్టపరిహారంగా రూ.1500 చెల్లిస్తారన్నారు. బీమా ప్రీమియం ఉన్న రైతులకు బీమా పరిహారాలు కూడా అందజేస్తారన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిర్దేశించిన టార్గెట్ 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు గా ఉందని అన్నారు. తుపానుకు ముందు జిల్లా వ్యాప్తంగా వరి పంట దిగుబడి 4 లక్షల 30 వేల మెట్రిక్ టన్నులు కాగా తుపాను అనంతరం పంటలు తినడంతో దిగుబడి 3లక్షల 57 వేల టన్నులుగా ఉందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇచ్చిన టార్గెట్ దాదాపుగా సరిపోతుందన్నారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా రైతులు వద్ద ఇబ్బందులు పెట్టకుండా సేకరించాలని మంత్రి సూచిం చారు. ధాన్యం భద్రపరుచు కునే నిమిత్తం అవసరమైన మేరకు సరఫరా కాబడిన టార్పాలిన్లు సమకూర్చా లన్నారు. ప్రభుత్వం గ్రామ సచివా లయాన్ని విజన్ యూనిట్ గా నియోజ కవర్గం విజన్ డాక్యుమెంట్ కార్యాలయంగా ప్రకటించిందని వాటి ద్వారా ప్రజలకు సుపరి పాలన అందించాలని అన్నారు. నిరుపయోగంగా ఉన్న హెల్త్ సెంటర్లలో తాత్కాలికంగా సిబ్బందిని నియమించి ఆరోగ్య సేవలు పునరుద్ధ రించాలన్నారు. నరేగా అనుసంధానంతో సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ప్రకారం పనులు చేపడుతూ 100 పని దినాలు కల్పించాలని ఆదేశించారు. ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందేలా జల వనరుల శాఖ ప్రతిపా దనలను రూపొందించి ఆ మేరకు నిధులు కోరుతూ రైతాంగానికి సాగునీరు సకాలంలో అందించాలని అన్నారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధి కారుల సమన్వయంతో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనగలిగామని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, డిఆర్ఒ కె.మాధవి, ఎంఎల్‌సిలు పేరాబత్తుల రాజశేఖరం, తోట త్రిమూర్తులు, బొమ్మి ఇజ్రాయిల్, కె.సూర్యనారాయణరావు, ఎంఎల్ఎలు ఎ.ఆనందరావు, బండారు సత్యానందరావు, వేగుళ్ల జోగేశ్వరరావు, దేవ వరప్రసాద్ గిడ్డి సత్యనా రాయణ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎంఎల్‌ఎలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు

వరి కోతలు ప్రారంభం

భారీగా పెరిగిన కూలి రేట్లు

ప్రజాశక్తి - రామచంద్రపురం


వేగాయమ్మపేటలో వరి కోతలు

వరుస అల్పపీడన వర్షాలు ఆపై మొంథా తుపాను ప్రభావంతో తొలకరి పంట 70 శాతం పైగా నేలమట్టం అయింది. అయితే రైతులు మిగిలిన పంటను చేతికి దక్కించుకోవాలనే ఉద్దేశంతో తొలకరి వరికోతలను రైతులు ప్రారంభించారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 17,560 ఎకరాల్లో వరి సాగు అవుతుండగా ఈసారి భారీ వర్షాలకు, తుపానులకు పదివేల ఎకరాలు పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. దీంతో పాటుగా కె.గంగవరం మండలంలోనూ 15, 800 ఎకరాలలో వరి పంట సాగు అవుతుండగా 8 ఎకరాలు పైగా వరి పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా రూ పొందించారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మళ్లీ వర్షాలు కురుస్తాయని అల్పపీడ ప్రభావం ఏర్పడిందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు మిగిలిన పంటను చేతికి దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ మేరకు కొన్ని పంటచేయలను హార్వెస్టర్లతో కోయిస్తుండగా బాగా నేలమట్టమైన వరి పంటను వ్యవసాయ కూలీలతో కోతలు ప్రారంభించారు. వాతావరణ మళ్లీ మేఘావృతమై ఉండడంతో రైతులు అయిన కాడికి మసుళ్లు చేసుకోవాలని ముమ్మరం గా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు వ్యవసాయ కూలీలంతా పట్టణాలకు వలసలు పోవడంతో కూలీల సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లో తగ్గిపోతోంది. దీని ప్రభావంతో పాటు వాతావరణం మార్పుల వల్ల కూలీలు కనీస ధర రూ.వెయ్యి పలుకుతోంది. మహిళా కూలీలకు రూ.700 నుంచి రూ.800 వరకు ధర పలుకుతుంది. అయినప్పటికీ రైతులు వెనకాడకుండా కూలీలతో పడిపోయిన పంట చేలు కోతలు కోయిస్తున్నారు. ఇప్పటికే విత్తనాలు ధాన్యం మాసూళ్లు చేసుకున్న రైతులు మెయిన్ రోడ్లపై ధాన్యం ఎండబెట్టుకుంటున్నారు. వీలైనంత త్వరగా ధాన్యాన్ని అమ్ముకుని వచ్చిన కాడికి చక్కబెట్టుకోవాలని రైతులు ఆలోచనలో ఉన్నారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడడంతో ఇదే అదునుగా కూలీలు కూలి రేట్లు మరింత పెంచే అవకాశం ఉందని రైతులు భావి స్తున్నారు. అయితే వాతావరణం రైతులకు అనుకూలిస్తుందో లేదో వేచిచూడాల్సి ఉంది. లేకుంటే మిగిలిన పంటచేలు కూడా అల్పపీడన వర్షాలకు నేలపాలు కావడం తప్పదని రైతన్నలు కలవరపాటుకు గురవుతున్నారు.

162 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రామచంద్రపురం


ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పట్టణం ముచ్చిమిల్లి లో మోడరన్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 162 మందికి శనివారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జివి.రావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 162 మందిని పరీక్షించామని. వీరిలో 15మందికి ఆపరేషన్ అవసరం అని వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. అలాగే పది మందికి ఉచితంగా కళ్ళజోళ్లు అందజేయడానికి ఎంపిక చేసినట్లు వివరించారు. కిరణ్ కంటి ఆసుపత్రి యాజ మాన్యం అందజేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మోడరన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరం విజయవంతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ హర్షిత, పాపారావు, మోడరన్ ఎన్ఎస్-ఎస్. ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు జి.మాణిక్యం, ఎ.శ్రీనివాస్, ఎన్.సుధాకర్ పాల్గొన్నారు.

రామచంద్రపురంలో ప్రజా దర్బార్

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజా దర్బార్ నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి మంత్రికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాదర్బార్లో వచ్చిన ప్రతి అర్జీను పరిశీలించి తక్షణమే సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా నియోజకవర్గాలతో పాటు రాష్ట్ర కార్యాలయంలో కూడా ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు సమస్యలు పరిష్కరిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ టిడిపి అధ్యక్షులు శివ, ఉపాధ్యక్షులు వాసు, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు..

తుపాను సాయం అందజేత

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని హసన్‌బాద గ్రామంలో మొంథా తుపాను కారణంగా ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు ప్రభుత్వం అందించిన బియ్యం, కిరాణా సరుకులను గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, శనివారం పంపిణీచేశారు. విఆర్ఒ నరహరశెట్టి సత్తిబాబు, మాజీ జడ్‌పి వైస్‌ఛైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, చేనేత సంఘం నాయకులు దొంతంశెట్టి సత్యప్రకాష్, చోడిశెట్టి వీరభద్రరావు, బొల్లం సత్తిరాజు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ తుపాను బాధితులకు ప్రభుత్వం సహాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.


వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న పి.గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ తగదు

ప్రజాశక్తి - అయినవిల్లి

పేదలకు ఉచిత వైద్య విద్యను అందించేందుకు గత వైసిపి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం వీటిని ప్రయివేటీకరణ చేయడం తగదని పి.గన్నవరం నియోజక వర్గ వైసిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అయినవిల్లి మండల పార్టీ అధ్యక్షుడు మేడిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రాపశంకరాయ గూడెం గ్రామంలో అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు గన్నవరపు శ్రీని వాస రావు పాల్గొని మాట్లాడుతూ ప్రజలంతా కూటమి ప్రభుత్వ నిర్ణయాలను నిశితంగా గమనిస్తున్నారని, కూటమికి తీవ్ర వ్యతిరేకత తప్పదన్నారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చింతలపాటి శ్రీనివాసరాజు, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ జాయింట్ సెక్రెటరీ వాసంశెట్టి తాతాజీ, రాష్ట్ర బూత్ వింగ్ కమిటీ సెక్రెటరీ చేట్ల రామారావు, యువజన విభాగం రాష్ట్ర సెక్రెటరీ గుత్తుల నాగబాబు, జిల్లా ఉపాధ్యక్షులు కుడిపూడి విద్యాసాగర్, కుడిపూడి రామకృష్ణ, నాయకులు పినిపే బుజ్జి, కుసుమ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 12 మంది ఎంపిక

ప్రజాశక్తి - రామచంద్రపురం



జాబ్ మేళాలో ఎంపికైన విద్యార్థులు

రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో 12 మంది ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని ఉపాధి భవన్లో జరిగిన ఈ జాబ్ మేళాలో రేడియంట్ అప్లైయన్స్ ఎలక్ట్రానిక్స్ ప్రయివేటు లిమిటెడ్-2, ప్రీమియర్ ఎనర్జీస్-1, రినేవ్ సిస్ ఇండియన్-4, మైక్రోమ్యాక్స్-2, ఫోక్సోన్-3 తదితర కంపెనీలో మొత్తం 12 మంది ఎంపికైనట్లు ఉద్యోగ భవన్ కార్యాలయ డైరెక్టర్ రామ్‌కుమార్ తెలిపారు.ఎంపికైన అభ్యర్థులు హైదరాబాదులో పనిచేస్తారని వెల్లడించారు. ఇంటర్వ్యూలో ఎన్నికైన వారిని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. జాబ్ మేళా ఏర్పాటు చేసి తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన మంత్రి సుభాష్, ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, ఉపాధి డైరెక్టర్ రామ్ కుమార్‌కు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి - కొత్తపేట


పంటల నష్టంపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న వరి, అరటి పంటలను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ బివి.రమణ, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ బోసుబాబు, కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ తో కలిసి శనివారం పరిశీలించారు. కొత్తపేట పరిధిలోని పనసలదొడ్డి శివారు మద్దుల మెరక గ్రామంలో పడిపోయిన వరి, అరటి తోటలను పరిశీలించి నష్టాన్ని నమోదు చేశారు. అనంతరం రైతులతో పంట నష్టం గురించి ఆరా తీశారు. ఆయన వెంట తహశీల్దార్ వై.రాంబాబు, మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన శాఖ అధికారి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి చేతులు మీదుగా పురస్కారం అందుకుంటున్న హనుమంత రావు

హనుమంతరావుకు 'ఆచార్య దేవోభవ'పురస్కారం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి చేసిన బీర హనుమంత రావుకు ఆచార్య దేవోభవ పురస్కారం అందుకున్నారు. నగర పంచాయతీ పరిధిలోని జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా, జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. హనుమంతురావు విద్యాభివృద్ధికి చేసున్న కృషిని గుర్తిస్తూ కాకినాడ చేయూత స్వచ్ఛంద సంస్థ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, కాకినాడ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ చేతులు మీదుగా ప్రతిభా పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సుబ్రమణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

11న 'కపిలేశ్వరపురం' మండల సమావేశం

ప్రజాశక్తి, - కపిలేశ్వరపురం


స్థానిక మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 11న నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ హెచ్.భానూజీరావు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సాకా శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈ నెల 11న ఉదయం 10.30 గంటలకు జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశానికి జడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారంతో హాజరుకావాలన్నారు.

యాత్రికులతో కిక్కిరిసిన వెంకన్న ఆలయం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కార్తీక మాసం పర్వదినం పురస్కరించుకుని శనివారం వెంకన్న ఆలయం యాత్రికులతో కిక్కిరిసింది. సుమారు లక్ష వరకు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ ముదునూరు వెంకటరాజు, డిసి నల్లం సూర్య చక్రధర్‌రావు ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షించారు. రాత్రి 10 గంటల వరకు యాత్రికుల రద్దీ కొనసాగింది. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ఆలయ ప్రాంగణ పరిసరాలన్నీ సిసి కెమెరాలు పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది పహారా నిర్వహించారు. ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు.

కార్టూన్ 'నిజం'



నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి - యంత్రాంగం


దాతకు చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ అధికారులు

జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో నిత్యాన్నదానానికి దాతలు విరాళాలు అందజేశారు.

మామిడికుదురు: బాలబాలాజీ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు పలువురు దాతలు విరాళాలు అందజేశారు. నగరానికి చెందిన దొమ్మేటి నాగేశ్వరరావు, శ్రీ గంగ దంపతులు శనివారం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దర్శించి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.10,116, పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన మంతెన వెంకటేశ్వర వర్మ, అశ్విని దంపతులు ట్రస్ట్‌కు రూ 10,116 విరాళముగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం, శ్రీ స్వామివారి చిత్రపటాలు, ప్రసాదాలు అందజేశారు.

అయినవిల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని శనివారం హైదరాబాద్‌కు చెందిన సిహెచ్.మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించికుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.10 వేలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటమును బహూకరించారు. దేవస్థానానికి వివిధ విభాగాల ద్వారా శనివారం రూ.4,73,413 ఆదాయం సమకూరిందన్నారు ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.20,232, నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.1,33,532 ఆదాయం వచ్చిందన్నారు 7,800 మంది భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకోగా 5,500 మంది అన్న ప్రసాదము స్వీకరించారన్నారు

ఆత్రేయపురం: ర్యాలి గ్రామంలో వెలసిన శ్రీ జగన్మోహిని కేశవ మరియు గోపాల స్వామి వాళ్ల ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానం నిర్వహించేందుకు శనివారం గుంటూరుకు చెందిన వసంతపు వెంకటేష్ మౌనిక దంపతులు రూ.7,500 ఇఒ బివి.వెంకటరమణమూర్తికి అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి శేష వస్త్రం తో సత్కరించారు.

మందేశ్వరస్వామికి రూ.1.79 లక్షల ఆదాయం

కొత్తపేట : మందపల్లిలో మందేశ్వర స్వామి దేవస్థానానికి రూ.1.79 లక్షల ఆదాయం సమకూరింది. ి తైలాభిషేకములు ద్వారా రూ.1,43,160, అన్న ప్రసాదం విరాళాలుగా రూ.36,600 మొత్తం వెరసి రూ.1,79,760 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్, ఇఒ దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు.


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

రాష్ట్ర స్థాయి వృతి నైపుణ్య పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - ఆలమూరు

అమలాపురం నందు సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న జిల్లా స్థాయిలో వృతి నైపుణ్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఆలమూరు మండల కేంద్రంలోని డాక్టర్ బొబ్బా జయశ్రీ జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్లస్ టుకు చెందిన విద్యార్థినులు టి.గ్లోరీ, ఎం.లిఖితా రెడ్డి, యు.మణి బ్యూటీలు వెల్ నెస్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ స్థాయి విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు సీనియర్ ఉపాధ్యాయులు కవి మల్లిక్ శనివారం తెలిపారు. ఈ మేరకు విజేతలకు డిఇఒ షేక్ సలీం బాషా, ఎపిసి జి.మమ్మీ, ఒకేషనల్ కో- ఆర్డినేటర్ రమేష్, జిసిడిఒ ఎంఎకె.భీమారావు తదితరులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించి శిక్షణనిచ్చిన ఎం.లక్ష్మిని జిల్లా అధికారులు అభినందించారన్నారు. అలాగే హెచ్ఎం కె.ఉమకు, ఉపాధ్యాయ బృందానికి అధికారులు ప్రత్యేక అభినందనలు తెలియజేసినట్లు సీనియర్ ఉపాధ్యాయులు మల్లిక్ తెలిపారు.

కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి - అమలాపురం

ఇన్విటేషనల్ ఓపెన్ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ -2025 పవర్స్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ వారు నిర్వహించిన కరాటే పోటీలలో అమలాపురం సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. పాఠశాలకు చెందిన బసవ మోక్షిత్ సింహ, దొంగ లక్ష్మీ దేవి, లింగోలు జయదీప్, వీరేన్, దార్లంక పునీత్ గోల్డ్ మెడల్స్ సాధించారు. వీరిని సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్, సివి. రామన్ స్కూల్ డైరెక్టర్ ఆర్. వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ జార్జ్ పీటర్, సివి.రామన్ ప్రిన్సిపల్ బి .కేశవరావు, హెచ్ఎం జి.రాజా, కరస్పాండెంట్ ఆర్.సత్య కుమార్, పిఇటి పావని కరాటే మాస్టర్ శీలం వెంకటరావు వీరిని అభినందించారు.

నేరాలు ఘోరాలు

ఆటోలు, బైకుల చోరీ ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-కాకినాడ

ఆటోలు, బైకులను అపహరిస్తున్న ముఠాను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకుని రూ.60 లక్షల విలువైన వాహనాలను రికవరీ చేశారు. ఎస్పి జి.బిందు మాధవ్ శనివారం తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాతోపాటు ఏలూరు, అనకాపల్లి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 40 చోరీ కేసుల్లో వీటిని రికవరీ చేశామన్నారు. విరవాడ సెంటర్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకుని, వారిని రిమాండ్‌కు పంపించారు. ఈ ముఠాలో పెమ్మాడి ఆశీర్వాదం, పెందుర్తి లోవరాజు, కొల్లి దురాప్రసాద్, కాల కృష్ణార్జున్, కనుమూరి గణేష్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని పోతవరంలో విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. నల్లజర్ల పోలీసులు తెలిపిన వివరాల మేరకు పోతవరం గ్రామానికి చెందిన దాడిచర్ల హరిబాబు బాత్రూంలో గ్లీజర్‌ను ఆన్ చేస్తూ ఉండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. హరిబాబుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం అతని భార్య గౌతమి ప్రియ నిండు గర్భిణి. హరిబాబు పోతవరం సెంటర్లో చెప్పుల దుకాణం నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతని మృతితో కుటుంబం రోడ్డున పడింది. పోలీసులు ఘటనా ప్రాంతాన్ని సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలీని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - కొవ్వూరు

కొవ్వూరు సీతారామ స్నాన ఘట్టం సమీపంలోని చర్చి ఎదుట గోదావరి నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని శనివారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి వయస్సు సుమారు 40 నుంచి 50 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని పట్టణ సిఐ పి.విశ్వం తెలిపారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించమన్నారు. సుమారు నాలుగు ఐదు రోజులు ముందు మృతిచెంది ఉండొచ్చనిపోలీసులు భావిస్తున్నారు. మృతదేహం పూర్తిగా పాడైంది. మృతుడి వంటిపై లుంగీ చొక్కా ఉన్నాయన్నారు. వివరాల కోసం 9440796622 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురంలో సంచలనం సృష్టించిన కంచిపల్లి శీను హత్య కేసును పోలీసులు ఛేదించారు. పట్టణం పరిధిలో కొంకాపల్లికి చెందిన కంచిపల్లి శ్రీనివాస్(37)ను హత్య చేసిన రౌడీ షీటర్ గంగుమల్ల షణ్ముఖేశ్వరరావు అలియాస్ కాసుబాబుతో సహా 8 మందిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. అమలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పి రాహుల్ మీనా ఈ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. కంచిపల్లి శ్రీను హత్య కేసులో అమలాపురానికి చెందిన ఎ1 గంగుమల్ల షణ్ముఖేశ్వరరావు (కాసుబాబు) రాజోలు మండలం వేగివారిపాలెంకి చెందిన ఎ2-అడబాల శంకర్ బంగారు, అమలాపురానికి చెందిన ఎ3-సలాది రాంబాబు (అప్పన్న) అమలాపురం పట్టణానికి చెందిన ఎ4-భాస్కర్ల దుర్గనాగప్రసాద్, అమలాపురం మండలం రెడ్డిపల్లికి చెందిన ఎ5-కరాటం నరేష్, రాజోలు మండలం వేగివారిపాలెంకు చెందిన ఎ6-యర్రంశెట్టి లింగయ్య నాయుడు, రాజోలు మండలం శివకోడుకి చెందిన అన్నదమ్ములు మోరం సత్యగంగా మణిక్యలరావు అలియాస్ సతీష్, ఎ8-మోరం వీరవెంకట సత్యశ్రీనివాస్‌లకు ఈ హత్యతో సంబంధం ఉందన్నారు. అక్టోబరు 25న ఇంటి నుంచి వెళ్లిన శ్రీనివాస్‌ను అదే రోజు రాత్రి అంబాజీపేట మండలం వక్కలంకలో హత్య చేశారన్నారు. హత్య అనంతరం శ్రీనివాస్ మతదేహాన్ని కారు వెనక సీటులో పెట్టి పి.గన్నవరం వద్ద గోదావరిలో పడేసినట్లు గుర్తించామని ఎస్పి తెలిపారు. హత్యకు గురైన కంచిపల్లి శ్రీనివాస్ నిందితుడు కాసుబాబును దూషించినట్టుగా సోషల్‌మీడియాలో ఆడియో వైరల్ అయినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపారు ఈ క్రమంలో తన ఉనికిని చాటుకునేందుకు కాసుబాబు పన్నాగం పన్ని శ్రీనివాస్‌ను హత్య చేసినట్లు చెప్పారు. అలాగే మృతుడు కంచిపల్లి శ్రీను నిందితుడు కాసుబాబుకు ఆర్థిక లావాదేవీలు మరొక కారణమని దీనిపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఈ కేసుకు సంబంధించి పలు సెక్షన్ల కింద నమోదు చేశామన్నారు.. కేసును ఛేదించడంలో కీలక పాత్ర వహించిన అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్, అమలాపురం పట్టణ సిఐ వీరబాబు, వారి సిబ్బందిని, కేసు దర్యాప్తు లో పాల్గొన్న క్రైమ్ సిఐ గజేంద్ర కుమార్, సిబ్బంది, అమలాపురం ఐటీ కోర్ టీమ్ సిబ్బందిని ఎస్పి అభినందించారు.

గంజాయి ముఠా అరెస్టు

ప్రజాశక్తి - రాజోలు

ఇన్ స్టా గ్రామ్ ద్వారా గ్రూప్ ఏర్పాటు చేసుకుని గంజాయి విక్రమించడంతో పాటు గంజాయి సేవిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాను రాజోలు పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం రాజోలు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ టివి. నరేష్ కుమార్ వెల్లడించారు. రాజోలు సిఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పాత గంజాయి నిందితులను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి కౌన్సిలింగ్ చేస్తున్న తరుణంలో రాజోలు సత్తిరాజు స్వామి వీధిలో ఉంటున్న పాత నిందితుడు బొండాడ విశాల్ ఇంట్లో గంజాయి ఉన్నట్లు సమాచారం అందింది. దీంతో రాజోలు ఎస్ఐ రాజేష్ కుమార్ తమ సిబ్బందితో కలిసి దాడి చేసి గంజాయి వ్యాపారం చేస్తున్న ఆరుగురు నిందితుల లతో పాటు నిల్వ ఉంచిన సుమారు రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బొండాడ విశాల్ మలికిపురం మండలం గూడవల్లి పల్లిపాలెంకు చెందిన మామిడిశెట్టి నాగేంద్ర వర్మ నుంచి గంజాయి కొని తీసుకువచ్చాడని సిఐ తెలిపారు. విశాల్ ఫేక్ ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి కొంత మంది యువకులను సభ్యులుగా చేర్చుకుని గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని సిఐ తెలిపారు. నిందితులు బొండాడ విశాల్, గూడవల్లికి చెందిన దొంగ లక్ష్మీ నాగ నరసింహారావు, చింతలపల్లికి చెందిన ముత్యాల సూర్య కిరణ్, చిక్కాల రవితేజ, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సుదర్శనం లక్ష్మీ మురళీధర్, అంతర్వేదిపాలెంకు చెందిన తోటే జాన్ సుభాకర్ లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

విద్యార్థుల ఆత్మహత్యలకు కారకులెవరు..?

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో విద్యార్థుల ఆత్మహత్యలు కలవరానికి గురి చేస్తున్నాయి. ఒక్కరోజే ముగ్గురు ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లాలో సంచలనమైంది. కాకినాడ జిల్లా తుని మండలం లోవకొత్తూరు పంచాయతీ సీతయ్యపేటకు చెందిన కోండ్రు కార్తీక్(15) తునిలోని ఓ ప్రయివేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. ఈ నెల 3వ తేదీ రాత్రి స్టడీ రూములో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గొల్లప్రోలు మండలం చెందుర్తికి చెందిన యాళ్ల సత్యదేవ్‌కుమార్ (18) తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఒక ప్రయివేటు విద్యా సంస్థలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సత్యదేవ్‌ను ఆయన తండ్రి ప్రసాద్ కళాశాలలో దింపి ఇంటికి వెళ్లేలోపే... ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు వార్త ఆయనకు చేరింది. మరోపక్క అదే రోజు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో పదేళ్ల బాలిక బలవన్మరణానికి పాల్పడింది. ఈ కేసులో నేటికీ పురోగతి లేదు. ఈ ఘటనల మరువక ముందే జిల్లాకు చెందిన మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. వీరంతా జిల్లాలోని ప్రముఖ ప్రయివేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులే కావడం గమనార్హాం. ఈ ఘటనల్లో సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసకున్న ఘటనలు శూన్యం. విద్యార్థులపై ప్రయివేటు యాజమాన్యాల ఒత్తిడి ఏ మేరకు ఉందో ఈ ఘటనలను బట్టి స్పష్టమవుతుంది.

పాలకులు గాని, అధికారులు గాని ఈ ఘటనలపై నోరు మెదిపిన దాఖలాలు లేవు. కొన్ని మీడియా సంస్థలు సైతం ఈ ఘటనలు ఏక దృష్టితో చూడకుండా విడగొట్టి విడగొట్టి వేర్వేరు వార్తలుగా ప్రసారం చేసి చేతులు దులుపుకున్నాయి. మరణాలకు వ్యక్తిగత కారణాలను సైతం కొన్ని ఆపాదించాయి. ఈ మరణాలను కప్పిపుచ్చుకునేందుకు ఆయా యాజమన్యాలు సఫలీకృతమయ్యాయి. మరణాలకు మూలాలను వెతికి వాటిని నివారించాల్సిన ప్రభుత్వం, అధికారులు మిన్నకుండటంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. భావిభారత పౌరులైన విద్యార్థులు యాజమాన్యాలు పెట్టే ఒత్తిళ్లకు ఇలా బలవుతున్నారు. వారానికి ఏడు రోజుల పాటు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు చదువుల పేర విద్యార్థులు ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో బంధీలవుతున్నారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఫీజులు కడుతున్న తల్లిదండ్రులు ర్యాంకుల మాయలో పడి, దాని వల్ల జరిగే నష్టాన్ని గ్రహించలేకపోతున్నారు.

జిల్లాలో అధిక భాగం ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలే ఉన్నాయి. లక్షలాది మంది విద్యార్థులు వీటిలో చదువుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైమరీ పాఠశాలల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, యు.పి, ఉన్నత పాఠశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలి. వీటిలో కూడా వారానికి మూడు రోజులు గంటపాటు ఆటలు ఆడించాలి. ఇక కళాశాలల విషయానికొస్తే ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే నిర్వహించాలి. మన రాష్ట్రంలో 90 శాతం విద్యా సంస్థలు ఈ నిబంధనలు పాటించిన పాపాన పోలేదు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేరుస్తున్న తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించాలి. ప్రయివేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కాదు కదా అసలు వారికి భవిష్యత్తు లేకుండా పోతుందనే విషయాన్ని గుర్తించాలి. ర్యాంకుల వేటలో సాగలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంకొంతమంది ఒత్తిడిని లోలోపల దాచుకుంటూ ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిబంధనలకు అనుగుణంగా తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ఇదే సందర్భంలో తల్లిదండ్రులు విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని గ్రహించాలి. ఆ ఒత్తిడిని అధిగమించేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది.

కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాల ఆగడాలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుమార్లు ఆందోళనకు దిగింది. పుస్తకాల అమ్మకాలు, సెలవు రోజుల్లో తరగతుల నిర్వహణ, ఇతర నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో రుజువులతో పాటూ పలుమార్లు అధికారులకు పట్టించింది. అప్పటికప్పుడు హడావుడి చేయడం తప్ప అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలు శూన్యం. ప్రయివేటు విద్యాసంస్థల్లో తనిఖీలు చేపట్టిన దాఖలాలు బహుతక్కువ. ఇక వాటిపై చర్యలు తీసుకున్న ఘటనలు ఎక్కడా లేవు. యాజమాన్యాల నజరాలకు అలవాటు పడిన అధికారులూ లేకపోలేదు. ఇప్పటికైన ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి ప్రయివేటు విద్యాసంస్థల ఆగడాలను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే సమాజానికి మెరుగైన భావిభారత పౌరులను తీర్చిదిద్ది దించగలం.



దస్తావేజులు పడిపోయినవి

జగ్గంపేట మండలం, రాజపూడి గ్రామానికి చెందిన రేఖ సత్యనారాయణ, S/o. బాబూరావుకు రాజపూడి పంచాయతి పరిధిలోని గ్రామ రెవెన్యూ తాలూకా సర్వే నెంబరు 409/77, 343/25 సెంట్లు వ్యవసాయ భూమి సంబంధించిన దస్తావేజు నెంబర్ 112/1992 ఒరిజినల్ దస్తావేజులు **ది. 03-11-2025** న మా ఇంటి నుండి జగ్గంపేట సెంటర్లో గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరికి యుండలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

రేఖ సత్యనారాయణ, S/o. బాబూరావు
రాజపూడి, జగ్గంపేట మండలం
సెల్: 8297241626



రాజవరంలో విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగలు

లతలతో తరచూ విద్యుత్ అంతరాయం

చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజల వినతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని వెలిచేరు గ్రామం నుండి రాజవరం వెళ్లే ఆర్‌అండ్‌బి రహదారి చెంతనే ఉన్న విద్యుత్ స్తంభానికి పచ్చని తీగలు అల్లుకొని తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతోంది. అయితే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో రాత్రి సమయంలో పల్లెలు అంధకారంలో ఉంటున్నాయి విద్యుత్ స్తంభాలకు పచ్చని తీగలు అల్లుకుని విద్యుత్ వైర్లకు పాకడంతో విద్యుత్తు ట్రిప్ అయ్యి తరచూ అంతరాయం కలుగుతోంది. మండలంలోని గ్రామాలలో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో రాత్రి సమయంలో అయితే విద్యుత్తు ట్రిప్ అయ్యి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజులు పాడైపోతే వాటిని పట్టించుకునే నాధుడే ఉండడు. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం ప్రతి శుక్రవారం ట్రీ కటింగ్ పేరుతో విద్యుత్ నిలుపుదల చేస్తున్నారు తప్ప పూర్తిగా పచ్చని తీగలను చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడుతోంది. మండలంలోని గ్రామాలలో రాత్రి సమయాలలో విద్యుత్ శాఖ సిబ్బంది. అందుబాటులో ఉండకపోవడం ఫోన్ చేసిన స్పందించకపోవడంతో గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నైపుణ్య పోటీల్లో ముక్తేశ్వరం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అయినవిల్లి

జిల్లా పరిషత్ బాలుర పాఠశాల అమలాపురం జడ్‌పి బాలుర పాఠశాల నందు నిర్వహించిన జిల్లాస్థాయి నైపుణ్య పోటీల్లో పిఎం శ్రీ జడ్‌పి ఉన్నత పాఠశాల ముక్తేశ్వరం నందు టెన్త్ చదువుతున్న విద్యార్థులు ఆటోమోటివ్ రంగంలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు. ఈసందర్భంగా అమలాపురంలోగిన పోటీలలో పాల్గొని అనంతరం జరిగిన అభినందన సభలో డిఇఒ షేక్ సలీం బాషా, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మమ్మీ చేతుల మీదుగా జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను విద్యార్థులు సానబోయిన పుష్కర్ విఘ్నేష్, యల్లమెల్లి, జానకి రామ్, ఆటోమోటివ్ ట్రైనర్ వై.వెంకటేష్ అందుకున్నారు. వీరిని జిసిడిఒ ఎంఎకె.భీమారావు, ఒకేషనల్ కో-ఆ ర్డినేటర్ రమేష్, మోడల్ ప్రైమరీ పాఠశాల హెచ్ఎం నేరేడుమిల్లి సత్యనారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.

సిబ్బందికి భద్రత కరువు

ప్రజాశక్తి - అంబాజీపేట

ఒక పక్క ప్రజల ప్రాణాలతో పాటు మరోపక్క సిబ్బంది భద్రతతోను విద్యుత్ శాఖ చెలగాటమాడుతోంది. అంబాజీపేట పరిధిలో ఇంటర్ లింక్ 33 కెవి ఎబి స్విచ్ పోతాయిలంకలో ఉంది. కరెంట్ స్తంభం కింద ఇటీవల తుపాను కారణంగా కురిసిన వర్షం కారణంగా చేరిన నీళ్లు, మరో పక్క తుప్పలతో ఉంది. అయితే రాత్రి సమయంలో సచివాలయ లైన్‌మ్యాన్‌లు స్విచ్ ఆన్, ఆఫ్ చేసే సమయంలో ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని విద్యుత్ శాఖ తీరు పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్విచ్ ఆన్,ఆఫ్ చెయ్యాలంటే కనీసం లైన్ ఇన్‌స్పెక్టర్ దగ్గర ఉండాలి. ఇలాంటి ప్రాంతంలో ప్రమాద పరిస్థితులలో జూనియర్ లైన్‌మ్యాన్‌ల చేతే ఆపరేట్ చేయడం విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.



33 కెవి విద్యుత్ ఆన్‌ఆపరేట్ చేస్తున్న సచివాలయ లైన్ మ్యాన్ (ఫైల్)

మహిళకు మంత్రి రూ.లక్ష ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి మంచానికే పరిమితమైన ఓ వ్యక్తి కుటుంబానికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. చిట్టూరి కనకలక్ష్మి, చిట్టూరి రామకృష్ణ భార్యాభర్తలు. వీరు 17వ వీధి మధ్య వీధిలో ఉంటున్నారు. రామకృష్ణ గతంలో చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయడ్డాడు. వైద్యులు ఆపరేషన్ చేసినా నయం కాలేదు. అప్పటి నుంచి మంచానికే పరిమితమయ్యాడు. దీంతో రామకృష్ణ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంది. ఈ విషయాన్ని ప్రజాదర్బార్‌లో కనకలలక్ష్మి మంత్రి సుభాష్‌కు విన్నవించింది. సమస్య విన్న మంత్రి సుభాష్ తక్షణం తన వ్యక్తిగత నిధుల నుంచి రూ. లక్ష రూపాయల చెక్కును ఆర్థిక సాయంగా అందించారు. మంచి వైద్యం చేయించి ఆరోగ్యం బాగు చేయించాలని సూచించారు. మంత్రి సుభాష్ మంచితనాన్ని, సేవా గుణాన్ని పలువురు ప్రశంసించారు.



మహిళకు రూ.లక్ష చెక్కు అందజేస్తున్న మంత్రి

IN THE HON'BLE COURT OF THE VII ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT : VISAKHAPATNAM
O.S. 93/2022

Between:
CANARA BANK, Dabagardens Branch, Visakhapatnam, Rep. by its Power of Attorney Holder ...Plaintiff
And
Vasireddy Nani ...Defendant

SUMMONS

To,
The Defendant :
Vasireddy Nani, S/o. late Papa Rao, (Legal heir of Vasireddy Papa Rao, (Deceased Borrower) R/at D.No.11-46, Vemagirithota, Vemagiri Village, Kadium Mandal, East Godavari District-533125.

Please take notice that the above-named Plaintiff has instituted the above suit against you for recovery of suit amount with subsequent interest and costs and other reliefs and the matter stands posted to **24-11-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **24-11-2025 at 10 : 30 A.M** in the above Court, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
Y.N. Rao,
Advocate
Visakhapatnam.
Cell:9247165839.

మహారాజశ్రీ ఎలమంచిలి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
O.S 293/2023

బిట్వీన్
ఎర్రిపల్లి తాతారావు ...వాది
అండ్
ఆకుల మణికంఠ అలియాస్ అయ్యప్ప ...ప్రతివాది

దావాసమును

టు,
ప్రతివాది:- ఆకుల మణికంఠ అలియాస్ అయ్యప్ప. తండ్రి ఆకుల భీమేశ్వరరావు, వయసు 38 సంవత్సరములు, వెల్డర్, డోర్ నెంబర్ 12-88, తురంగి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబర్ దావాలో పై కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున, సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **27-11 2025 వ తేదీకి వాయిదా** వేసి ఉన్నారు. కావున ఆరోజు **ఉదయం 10:30 నిమిషములకు** మీరు స్వయంగా గాని, లేక మీ తరుపున లాయర్ గారు గాని, పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములను తెలుపుకొనవలెను, మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడును.

(కోర్టు వారి ఆర్డర్)
K. సురేష్ బాబు
వాది తరపు అడ్వకేట్, అనకాపల్లి.
సెల్ : 9553505999.

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. 25/2018, I.A. 31/2025
I.A. 32/2025, I.A. 33/2025
I.A. 34/2025, I.A. 35/2025
I.A. 36/2025

Between:
శాఖా సూర్యచంద్ర భాస్కరరావు -పిటీషనరు
AND
ఉద్దిశ నాగేశ్వరరావు @ నాగరాజు -రెస్పాండెంట్స్

R-29: గారపాటి వీర వెంకట సత్యరామ్, S/o. సుబ్బారావు, 48 సం॥లు, R/o. డో.నెం. 4-4-82/7, అబ్బిరెడ్డి వారి వీధి, అమలాపురం టౌన్

R-30: గోనిమడతల సత్యనారాయణమూర్తి, S/o. సుబ్బారావు, 76 సం॥లు, R/o. కందికుప్ప, కాట్రేనికోన మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

యీ నెంబరు I.P. లో పై పిటీషనరును ఇన్సాల్వెన్సీగా డిక్లేరు చేయించమని కోరుచూ I.P. దాఖలు చేసినారు. ఈ పై నెంబర్లు I.A. లలో మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపించినను తీసుకొనచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం **ది. 12-11-2025 వాయిదా తేదీ** అని **మీకు తెలియజేయడమైనది. సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 గం॥లకు** శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేదీ: 12-11-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
చింతపల్లి అజయ్‌కుమార్
అమలాపురం అడ్వకేట్, విద్యుత్‌నగర్
ది.05-11-2025 అమలాపురం

ప్రకటన

నా క్లయింట్ నల్లాల నాగేంద్ర, తండ్రి : వి.వి.సత్యనారాయణ వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు ఆస్తి యొక్క యాజమాన్య బదిలీలు ద.నెం.లు 50803/2024, 50514/2024, 1631/1957, 1033/1965, 1032/1965 ద్వారా జరిగి ఇంటి పన్ను కూడా నా క్లయింట్ పేరుపై కలదు. అయితే సదరు ద.నెం.లలో 1631/1957, 1033/1965, 1032/1965 దస్తావేజులు పోయినవి. ఈ పోయిన దస్తావేజులపై పోలీస్ ఫిర్యాదు, దొరకబడని ధృవీకరణ (నాన్ ట్రేసింగ్) నెం.12500584390గా నమోదు అయ్యింది. **షెడ్యూలు ఆస్తి వివరాలు :** పూర్వపు తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పెద్దాపురం ఎస్.ఆర్.ఓ., పెద్దాపురం మండలం, రామభూపాల పట్నం గ్రామం మరియు పంచాయతీ, డోర్ నెం. 1-174, **ఐటమ్ నెం.1 :** 252.71 చ॥గ॥ హద్దులు : తూర్పు : యం.కాసులమ్మ, పడమర : జి.కె.మూర్తి, ఉత్తరం : ఐటమ్ నెం.2, దక్షిణం : యన్.శ్రీను, సత్తెయ్య
ఐటమ్ నెం.2 : 10.67 చ॥గ॥ హద్దులు : తూర్పు : ఐటమ్ నెం.1, పడమర : జి.కె.మూర్తి, ఉత్తరం : ఐటమ్‌నెం.1 మరియు రోడ్డు, దక్షిణం : యన్.శ్రీను, సత్తెయ్య.
ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో గృహరుణం పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్‌కి తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేయ గలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గానీ ఏ విధమైన స్థిరపరచ జాలవని యావన్మందికి తెలియజేయు చున్నాను.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్ : 95818 73334.

చిన్నారులకు సాయం అందజేత

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలి గ్రామ పరిసర ప్రాంతాలలో నిరుపేద చిన్నారులకు గ్రామానికి ప్రముఖ ఇంద్రజాలకుడు చింత శ్యామ్ తన తల్లి నాగ వీరమని ప్రథమ వర్ధంతి సందర్భంగా రూ. 1500 చొప్పున పది మందికి అందజేశారు. అలాగే 50 మంది వృద్ధులకు ఫ్రూట్స్, బి కాంప్లెక్స్ మందులు అందజేశారు. వందమంది వలస కూలీలకు భోజనాలను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో డాక్టర్ సూర్యచంద్రరావు, మోహిత్ కృష్ణ, సాయి సీత, శ్రీకాంత్, తేజశ్రీ, ఉప్పుగంటి శ్రీధర్, కుమార లక్ష్మి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KETA SAYAMMA, (New Name), W/o. Nageswara Rao, Previously called **KETA SAIYAMMA (Old Name)** Resident of D.No.01-01-025, Ganapathi Nagar, Mettakuru, Yanam-533464, Puducherry, India, Now changed my name from **KETA SAIYAMMA (Old Name)** to **KETA SAYAMMA (New Name).** Hence forth I will be called as **KETA SAYAMMA (New Name)** for all purpose.

ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు
O.S.No. 45 of 2022

Between:
కనికెళ్ల సుబ్బారావు ...వాది
మరియు
పాక ఉష వగైరాలు ...ప్రతివాదులు

To,
D1: పాక ఉష D2: పాక హర్షిత్ D3: పాక జస్మిత
D1: పాక ఉష, W/o.(లేట్) పాక దొరబాబు, వయస్సు 45 సం॥లు, హిందువు, గృహిణి, A-1, పద్మావతి రెసిడెన్సీ, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా (యూనియన్ బ్యాంక్), శాంతి నగర్, కాకినాడ, కాకినాడ మండలం, కాకినాడ J.C.J.C. E.G. జిల్లా.
D2: పాక హర్షిత్, S/o. లేట్ పాక దొరబాబు, వయస్సు 24 సం॥లు, హిందువు, ఉద్యోగం, పద్మావతి రెసిడెన్సీ, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా (యూనియన్ బ్యాంక్), శాంతి నగర్, కాకినాడ, కాకినాడ మండలం, కాకినాడ J.C.J.C. E.G.జిల్లా.
D3: పాక జస్మిత D/o.(లేట్) పాక దొరబాబు, వయస్సు 19 సం॥లు, హిందువు, విద్యార్థి, పద్మావతి రెసిడెన్సీ, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా (యూనియన్ బ్యాంక్), శాంతి నగర్, కాకినాడ, కాకినాడ మండలం, కాకినాడ J.C.J.C. E.G.జిల్లా.

పై నెంబరు దావా ది.17-11-2025వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివున్నది. పై దావా నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది.17-11-2025వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి** మీరు స్వయంగా కానీ, మీ న్యాయవాదితోగాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయిమీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్ట వారు తీర్పుచెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
M.K.మొహియుద్దీన్, అడ్వకేట్, పెద్దాపురం.

జొన్నాడలో వన సమారాధన

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడలో శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక వన సమారాధన శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వనసమారాధనలో సుమారు పదివేల మంది యాత్రికులు వివిధ గ్రామాల నుంచి హాజరయ్యారు. దాతలు గోడవర్తి సత్యనారాయణ మూర్తి (జిఎస్ఎన్) రూ.50వేలు, నామల సూరిబాబు రూ.10వేలు, కోపాక వెంకటేశ్వరావు రూ.15 వేలు, గొడవర్తి దుర్గాప్రసాద్, గన్ని సత్యనారాయణ మూర్తి, వట్టికూటి గణపతిలు కలిసి రూ.25వేలు, నామాల సత్యనారాయణ మూర్తిరూ.5,116, చిన్న మొత్తాలలో పలువురు దాతలు విరాళాలు అంద జేశారు. బొబ్బా సత్యనారాయణ మూర్తి, ఆయన కుటుంబ సభ్యులు, నామాల వెంకట సుబ్బారావు, నెక్కంటి వీరబాబు, వంటిపల్లి కృష్ణారావు, గన్ని సత్య నారాయణమూర్తి, నడిపల్లి వీర వెంకట సూర్య నాగ సతీష్, శిరీష దంపతులు, నామాల లక్ష్మీ తులసమ్మ, ముత్యాల శ్రీనివాస్, గన్ని చిన్నఅబ్బు, వట్టికూటి సర్వేశ్వరరావు తదితరులు వనసమారాధలో ఆహార పదార్థాలను ఏర్పాటుచేశారు.



పాల్గొన్న యాత్రికులు

జనార్థన స్వామిని దర్శించుకున్న సత్తిబాబు దంపతులు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని నవ జనార్ధన ఆలయాల్లో నాలుగోదైన శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయంలో మండల టిడిపి అధ్యక్షులు ఈదల సత్తిబాబు దంపతులు స్వామివారి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఈదల సత్తిబాబు దంపతులకు ఆలయం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర సాయి భగవాన్ ఆచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో బొబ్బా రాంబాబు, చిన్నం సుబ్బలక్ష్మి, డి.విజయలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీగా సూరిబాబు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వైసిపి రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీగా గుణ్ణం సూరిబాబు నియమిస్తూ మాజీ సిఎం వైఎస్.జగన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శనివారం రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ గుణ్ణం సూరిబాబును అభినందించారు. బాధ్యతగా పదవి నిర్వర్తించాలని ఈ సందర్భంగా బోస్ ఆయనకు సూచించారు. సూరిబాబు ఎంపిక కావడం పట్ల పార్టీ ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్, నాయకులు అభిమానులు సూరిబాబు ను అభినందించారు.

మహారాజు శ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు: ఖమ్మం.
O.S.No. 488/2024

బిట్వీన్ :
చిన్నబోయిన @ వాకదాని సాహితీ మరియు ఇతరులు ... వాదులు
మరియు
చిన్నబోయిన శ్రీనివాసరావు మరియు ఇతరులు ..... ప్రతివాదులు

ఇందుమూలంగా చిన్నబోయిన @ వాకదాని సాహితీ మరియు వాది రెండు, మూడు, నాలుగు, మైనర్లు అయినందున వారి తరపున వారి అమ్మగారి ప్రతినిధిగా వ్యవహరించుచూ ఖమ్మం రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు suit for partition and seperate possesstion దావా ఫైల్ చెసినారు అట్టి దావా నందు మీకు అనగా D3 నూకవరపు లక్ష్మి భర్త:నాగేశ్వరావు, వయసు 49, వృత్తి:గృహిణి, ఇంటి నెంబర్ 3-96,పాతూరు గ్రామము, సీతానగరం, మిర్తిపాడు, తూర్పుగోదావరి జిల్లా. అను మీరు తేదీ 19-11-2025 న మీరు స్వయంగా గాని లేదా మీతరపు న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరు లేని యెడల కేసును మీకు పరోక్షంగా తీర్మానించబడును

//కోర్టు వారి అనుమతి తో//
పులి నరసింహారావు
అడ్వకేట్, ఖమ్మం
సెల్ నెం :9440160203

ప్రకటన

మా క్లయింట్లు అయిన కాకినాడ సిటీ, జగన్నాధపురం, J. రామారావుపేట, సమ్మిడివారి వీధి, డోర్.నెం.62-6-50, కాపురస్తులు **(1) సూరి నూకరాజు గారి కుమారుడు శ్రీనివాసరావు (2) సూరి శ్రీనివాసరావు గారి భార్య సత్యకుమారి మరియు (3) సూరి శ్రీనివాసరావు గారి కుమారుడు జీవన్ లు** ఇచ్చిన సంజాయిషీపై

పై ముగ్గరూ, సమ్మిడివారి వీధి, డోర్. నెం.62-6-46 కాపురస్తులు కొల్లూరి చంద్రమోహన్ గారి కుమారుడు కొల్లూరి మణికంఠ గారి వద్ద రూ.6,00,000/- చే బదులు తీసుకొని ది.20-01-2024వ తేదీన ప్రామిసరీ నోటు మరియు అంగీకార హామీ పత్రము మరియు రెండు ఖాళీ ప్రామిసరీ నోట్ల మీద సంతకాలు చేసినవి హామీగా తీసుకొనయున్నారు. దరిమిలా 3 నెలలలోగా ఇవ్వాలన్న హామీ మీద మా క్లయింట్లు ఏప్రియల్, 2024వ సం॥రంలో పూర్తి సొమ్ము మరియు వడ్డీతో చెల్లించియున్నారు. పలుమార్లు మా క్లయింట్లు సదరు కొల్లూరి మణికంఠను మరియు అతని తండ్రి అయిన చంద్రమోహన్‌లను హామీగా తీసుకున్న పేపర్లు ఇమ్మని ప్రాధేయపడిననూ ఇవ్వక కాలమాపన చేస్తూ వస్తున్నారు. కావున అట్టి పేపర్లు ఏవైనా దురుద్దేశ్యపూర్వకంగా ఉపయోగించాలని చూసిననూ వారిపై చట్ట రీత్యా తగు చర్య తీసుకోబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

M.R. SHARIEF
P. SATISH KUMAR, Advocates
#12-2-25, Dantuvari Street, KAKINADA.
Cell: 9948666679, 9553153355

ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు
I.A.No.38 of 2022 in O.S.No.45 of 2022

Between:
కనికెళ్ల సుబ్బారావు ...పిటీషనర్
మరియు
పాక ఉష వగైరాలు ...రెస్పాండెంట్లు

To,
R1: పాక ఉష R2: పాక హర్షిత్ R3: పాక జస్మిత
R1: పాక ఉష, W/o.(లేట్) పాక దొరబాబు, వయస్సు 45 సం॥లు, హిందువు, గృహిణి, A-1, పద్మావతి రెసిడెన్సీ, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా (యూనియన్ బ్యాంక్), శాంతి నగర్, కాకినాడ, కాకినాడ మండలం, కాకినాడ J.C.J.C. E.G. జిల్లా.
R2: పాక హర్షిత్, S/o. లేట్ పాక దొరబాబు, వయస్సు 24 సం॥లు, హిందువు, ఉద్యోగం, పద్మావతి రెసిడెన్సీ, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా (యూనియన్ బ్యాంక్), శాంతి నగర్, కాకినాడ, కాకినాడ మండలం, కాకినాడ J.C.J.C. E.G.జిల్లా.
R3: పాక జస్మిత D/o.(లేట్) పాక దొరబాబు, వయస్సు 19 సం॥లు, హిందువు, విద్యార్థి, పద్మావతి రెసిడెన్సీ, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా (యూనియన్ బ్యాంక్), శాంతి నగర్, కాకినాడ, కాకినాడ మండలం, కాకినాడ J.C.J.C. E.G.జిల్లా.

పై నెంబరు పిటీషన్ ది.17-11-2025వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివున్నది. పై పిటీషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది.17-11-2025వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి** మీరు స్వయంగా కానీ, మీ న్యాయవాదితోగాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయిమీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్ట వారు తీర్పుచెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
M.K.మొహియుద్దీన్, అడ్వకేట్, పెద్దాపురం.

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. No. 579/21 in O.S. No. 192/15

Between:
చిక్కం గంగాధర్, వగైరా -పిటీషనర్లు
మరియు
చిక్కం రామాయ్యమ్మ, వగైరాలు -రెస్పాండెంట్లు

R-8: యాళ్ళ నారాయణమూర్తి, 52 సం॥లు, S/o. వై.ఎన్.ఎస్.నాయుడు, డో.నెం.1-6, కొండుకుదురు.
R-9: యాళ్ళ రామకుమార్, 48 సం॥లు, S/o. వై.ఎన్.ఎస్.నాయుడు, డో.నెం.1-6, కొండుకుదురు.
R-10: యాళ్ళ లక్ష్మణకుమార్, 48 సం॥లు, S/o. వై.ఎన్.ఎస్.నాయుడు, డో.నెం.1-6, కొండుకుదురు.

ఈ పై గ్రంథంలో 2వ ప్రతివాది లేటు యాళ్ళ రంగా మణి గార్కి వారసులుగా చేర్పించుటకు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికిని మీరు వాటిని త్రిప్పివేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, మీరు **ది. 13-11-2025 ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ అభ్యంతరములు తెలియచేయవలెను. లేని యెడల మీ పరోక్షమున పై పిటీషన్ తీర్మానించబడునని గ్రహించగలరు.

జి.ఎస్.నాయుడు
అమలాపురం న్యాయవాది, అమలాపురం
ది.07-11-2025 సెల్: 9440925462

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జ్ వారి కోర్టు కాకినాడ
I.A.No.955/2025
A.S.S.R.No.5855/2023

Between:-
కేసినబోయినఅప్పలరాజు ...పిటిషనరు
మరియు
కొమలి మహేశ్వరరావు @ మహేశ్ వగైరాలు ...రెస్పాండెంట్లు

R1. కొమలి మహేశ్వరరావు @ మహేశ్ తండ్రి పట్టాభిరామారావు, డోర్‌నెం. 7-412/1, గోకవరం రోడ్డు, జగ్గంపేట.

నోటీసు

కోర్టువారి ఆదేశము ప్రకారం 1వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసుల స్వీకరించుటకు నిరాకరించు చున్నారు. కావునా పై నెంబరు కేసు వాయిదా **10-11-2025** ఉదయం **గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క అభ్యంతరములు కోర్టువారికి తెలియ పర్చుకొనవలెను. లేనియెడల మీ పరోక్షములో సదరు కేసు విచారించి తీర్మానము చేయబడును.

K.జాన్ జోసఫ్
అడ్వకేట్, కాకినాడ
సెల్.7702946663

మహారాజశ్రీ పిఠాపురం 12వ జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 886/2022
A.S.S.R. 2447/2022

బిట్వీన్:
కన్నూరి బంగారయ్య @ బాబురావు (died) మరియు ఒకరు -పిటీషనర్స్/ అప్పిలెంట్స్
మరియు
కన్నూరి నాగేశ్వరరావు (died) మరియు ఇతరులు -రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్స్

To:
R-2: సింహాద్రి సత్యనారాయణ, S/o. సూర్యనారాయణ, 83 సం॥లు, AP IICEES, D.No. 58, Near Bhavani Costing, రమణయ్యపేట, కాకినాడ (JCJ limits)
R-8: కొల్లి అచ్యుతాంబ, W/o. మహేష్, 53 సం॥లు, గృహిణి, గ్రంధివారి వీధి, తుని పట్టణం
R-10: కన్నూరి లీలావతి, D/o. నాగేశ్వరరావు, 43 సం॥లు, గృహిణి, గ్రంధివారి వీధి, తుని పట్టణం
R-11: కన్నూరి వెంకట రామకృష్ణ, S/o. బంగారయ్య, 53 సం॥లు, ప్రైవేటు ఉద్యోగి, డో.నెం. 10-5-2, రామారావుపేట, కాకినాడ

పై నంబరు దావాలో రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 20-11-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
దల్లి శ్రీనివాసరావు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9247396782